TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 354 | గురువారం 31-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## పీవోకేను ఇచ్చింది మీరే

**దానిని బీజేపీ ప్రభుత్వమే తిరిగి తీసుకొస్తుంది**

**కేంద్ర హోం మంత్రి అమిత్ షా**

న్యూఢిల్లీ, జూలై 30: 'పీవోకేను మీరే ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం మాత్రమే దాన్ని తిరిగి తీసుకొస్తుంది' అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ పార్టీకి స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం రాజ్యసభలో ఆయన సవాల్ చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై జరిగిన చర్చకు ఆయన బుధవారం సమాధానం ఇచ్చారు. "ఎవరో కోరారని ఆపరేషన్ సిందూర్‌ను ఆపేయలేదు. పాకిస్థాన్ మన ముందు మోకరిల్లింది. దయచేసి ఇంతటితో ఆపేయండి... అని వారి డీజీఎంవో మనకు ఫోన్ చేసి అభ్యర్థించారు. పాక్ మన దేశంలోని పౌరులు నివసించే ప్రాంతాలపై దాడులకు పాల్పడింది. కానీ భారత్ మాత్రం వారి 11 ఈ సభ ద్వారా ఉగ్రవాదులకు నేను ఒకటే చెప్పాలనుకుంటున్నాను. మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి. జమ్మూ కశ్మీర్ ఉగ్రవాదం నుంచి విముక్తి పొందుతుంది. ఇది ప్రధాని మోదీ సంకల్పం' అని అమిత్ షా స్పష్టం చేశారు.

## మోదీకి ధైర్యం లేదు

**ట్రంప్ అబద్ధాలాడుతున్నారని చెప్పలేకపోతున్నారు**

**అలా చేస్తే ఆయన నిజం బయటపెడ్తారు: రాహుల్**



న్యూఢిల్లీ, జూలై 30: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నదంతా అబద్ధమని ప్రధాన మంత్రి మోదీ చెప్పలేకపోతున్నారని కాంగ్రెస్ విమర్శించింది. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణలో తాను కీలక పాత్ర పోషించానని ట్రంప్ ఇప్పటికి దాదాపు 30సార్లు ప్రకటించుకోవడంపై మోదీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ట్రంప్ అబద్ధం చెబుతున్నారని చెప్పే ధైర్యం మోదీకి లేదని ఎద్దేవా చేసింది. కాల్పుల విరమణ విషయంలో తన పాత్ర గురించి ట్రంప్ అబద్ధం చెబుతున్నారని మోదీ చెప్పలేరని, అలా చేస్తే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిజాన్ని బయట పెడతారని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ విమర్శించారు.

## మణిపూర్‌లో మరో ఆరు నెలలు రాష్ట్రపతి పాలన

**తీర్మానానికి లోక్‌సభ ఆమోదం**



న్యూఢిల్లీ, జూలై 30: ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను ఆగస్టు 13 తర్వాతి నుంచి మరో ఆరు నెలలు పొడిగించడానికి సంబంధించిన తీర్మానానికి బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపింది. హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ తీర్మానాన్ని లోక్‌సభలో చర్చకు ప్రవేశపెట్టారు. మణిపూర్‌లో ఫిబ్రవరి 13న రాష్ట్రపతి పాలన ను విధించగా.. ఏప్రిల్ 2న పార్లమెంట్ ఆమోదం తెలిపిందని స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు. రాష్ట్రపతిపాలనకు పార్లమెంట్ తెలిపిన ఆమోదం ఆరు నెలల పాటు చెల్లుబాటు అవుతుంది. ఒకవేళ రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలల పాటు పొడిగించాలంటే చట్టబద్ధమైన తీర్మానాన్ని పార్లమెంట్‌లోని ఉభయ సభలు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాతి నుంచి ఒకే ఒక మరణం చోటు చేసుకుందని కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో శాంతి స్థాపనకు రాష్ట్రపతి పాలన ముఖ్యమన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నియంత్రణలో ఉన్నాయని తెలిపారు.

# రాష్ట్రంలో మరో డిస్కం

## ఉత్తర, దక్షిణ డిస్కంలు వాణిజ్య కార్యకలాపాలకే..

**ఆర్థిక సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయండి**

**విద్యుత్తు వ్యవస్థ ప్రక్షాళనకు సంస్కరణల అమలు**

**అధిక వడ్డీల రుణాలతో డిస్కమ్‌లు డీలా పడ్డాయ్**

**6 శాతం వడ్డీ ఉండేలా వాటిని రీస్ట్రక్చర్ చేయండి**

**ప్రభుత్వ విద్యాసంస్థల్లో, ఆఫీసుల్లో సౌర విద్యుత్తు**

**సచివాలయంలోనూ సోలార్ రూఫ్‌టాప్, ఫెన్సింగ్**

**ఇంధన శాఖపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, జూలై 30: రాష్ట్రంలో కొత్తగా మరో విద్యుత్తు పంపిణీ సంస్థ (డిస్కమ్) ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కొత్త డిస్కమ్ ఏర్పాటుకు గల ఆర్థిక సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలన్నారు. విద్యుత్తు వ్యవస్థ ప్రక్షాళనకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని చెప్పారు. విద్యుత్తు పంపిణీ సంస్థలన్నీ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే సంస్థ వల్ల డిస్కమ్‌లకు ఆర్థిక లబ్ధి చేకూరే అవకాశాలు ఉంటాయా? అనే అంశాలపై చర్చించాలని సూచించారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ)తో సంప్రదింపులు జరపాలన్నారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇంధన శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్, దక్షిణ డిస్కమ్ సీఎండీ ముషారఫ్ అలీ, ఉత్తర డిస్కమ్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి శరత్‌తో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, ఇళ్లకు 200 యూనిట్ల దాకా ఉచిత విద్యుత్తు అందించే గృహజ్యోతి, విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్తును అందించే కనెక్షన్లన్నీ కొత్తగా ఏర్పాటు చేసే డిస్కమ్ పరి?ధిలోకి తేవాలని సూచించారు. ఉత్తర, దక్షిణ డిస్కమ్‌లను వాణిజ్య కార్యకలాపాల కోసమే వినియోగించుకునే దిశగా ఆలోచన చేయాలని చెప్పారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం టీజీ ఎస్పీడీసీఎల్ (హైదరాబాద్), టీజీ ఎన్పీడీసీఎల్ (వరంగల్) ఉండగా.. కొత్తగా మరో డిస్కమ్ రానుంది. దీనివల్ల ప్రస్తుత డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడి, జాతీయ స్థాయిలో పరపతి పెరుగుతుందని సీఎం అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునర్వ్యవస్థీకరణతో పాటు విద్యుత్తు సంస్థలపై ఇప్పుడున్న రుణ భారాన్ని తగ్గించాలని సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీతో తీసుకున్న రుణాల వల్ల డిస్కమ్‌లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను 6 శాతం వరకు వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు పెట్టాలని ఆదేశించారు. సౌర విద్యుత్తును అందుబాటులోకి తేవాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో కూడా సౌర విద్యుత్తును అందుబాటులోకి తేవాలని చెప్పారు. సచివాలయంలో నీడ లేకపోవడంతో వాహనాల పార్కింగ్‌కు ఇబ్బందులు వస్తున్నాయన్నారు. విద్యుత్తు అవసరాలతో పాటు పార్కింగ్ ఇబ్బందులు తొలగేలా సచివాలయం చుట్టూ సోలార్ ఫెన్సింగ్, సోలార్ రూఫ్ టాప్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకోసం యుద్ధప్రాతిపదికన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఇందిర సౌర గిరి జలవికాసం పథకాన్ని అన్ని గిరిజన, ఆదివాసీ గూడేలు, ఏజెన్సీ ప్రాంతాల్లో అమలు చేయాలని చెప్పారు. రానున్న మూడేళ్లలో 2.10 లక్షల మంది ఎస్టీ రైతులకు పథకాన్ని వర్తింపజేయాలని, 6 లక్షల ఎకరాలకు సౌరవిద్యుత్తు పంపుసెట్లు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్‌ను అధికారులు వివరించారు. 2020 ఫిబ్రవరి 20న 13168 మెగావాట్ల డిమాండ్ ఏర్పడగా.. 2021 మార్చి 26న 13,688 మెగావాట్లు, 2022 మార్చి 29న 14,163 మెగావాట్లు, 2023 మార్చి 30న 15,497 మెగావాట్లు, 2024 మార్చి 8న 15623 మెగావాట్లు, 2025 మార్చి 20న అత్యధికంగా 17,162 మెగావాట్ల డిమాండ్ ఏర్పడిందని అధికారులు సీఎంకు నివేదించారు. వార్షిక విద్యుత్తు వినియోగం ఏటా 9.8 శాతం దాకా పెరుగుతోందని గుర్తుచేశారు. కొన్ని ప్రాంతాల్లో వినియోగ వృద్ధి 15 శాతం ఉండగా.. మరికొన్ని ప్రాంతాల్లో 30 శాతంగా ఉందన్నారు. డిమాండ్‌ను బట్టి విద్యుత్తు వినియోగ ప్రాంతాలను నాలుగు కేటగిరీలుగా విభజించినట్లు తెలిపారు.

## బీజేపీ నేతలది అవివేకం!

**రామచందర్‌రావు వ్యాఖ్యలు అర్థరహితం: తుమ్మల**



హైదరాబాద్, జూలై 30: ప్రస్తుత ఖరీఫ్ ఎరువుల గురించి తెలంగాణ ప్రభుత్వం అడుగుతుంటే.. బీజేపీ నేతలు గత యాసంగి గురించి మాట్లడటం వారి అవివేకానికి అద్దం పడుతోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. 2024-25 యాసంగి మిగులు యూరియా 1.92 లక్షల మెట్రిక్ టన్నులు సర్కారు వద్ద ఉన్నందువల్లే.. ఈ ఖరీఫ్‌లో కేంద్రం కేటాయింపుల ప్రకారం ఇవ్వకపోయినా సర్దుబాటు చేశామని చెప్పారు. ఎరువుల లెక్కలపై బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు చేసే అర్థరహిత వ్యాఖ్యలను ఏమాత్రం సహించేది లేదన్నారు. 'మీకు లెక్కలు తెలియకుంటే.. తెలుసుకొని మాట్లాడాలి. కానీ.. ఎవరో రాసిచ్చింది కాదు. మీ అధ్యక్ష పదవిపై మీ పార్టీ నేతలకు చాలా మందికి కోరిక.. అందుకే మీతో ఇలాంటి మాటలు మాట్లాడించి.. రాజీనామా చేయించాలని చూస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. 'ఈ ఖరీఫ్ సీజన్ కోసం కేంద్రాన్ని 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అడిగితే.. రాష్ట్రం వద్ద గత యాసంగి మిగులు 1.92 మెట్రిక్ లక్షల టన్నులు ఉండటంతో 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించింది. ఇందులో ఇప్పటివరకు 4.36 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేసింది. జూలై వరకు 2.24 లక్షల టన్నుల లోటు ఏర్పడింది. ఇక ఖరీఫ్ మొత్తానికి 5.44 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉంది.

## రాహుల్.. చైనా గురువు

**అవి చాలక చైనా రాయబారితో ట్యూషన్లు**

**విదేశాంగ మంత్రి జైశంకర్ ఎద్దేవా**



న్యూఢిల్లీ, జూలై 30: విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీని, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌ను చైనా గురువులుగా అభివర్ణించారు. దౌత్యవేత్తగా పనిచేసిన తనకు చైనా గురించి పెద్దగా తెలీదని.. రాహుల్, ఆయన కుటుంబ సభ్యులు మాత్రం బీజింగ్ ఒలింపిక్స్‌కు వెళ్లి చైనా గురించి తెలుసుకున్నారని.. ఇక్కడి చైనా రాయబారి నుంచి ప్రత్యేకంగా ట్యూషన్లు చెప్పించుకున్నారని ఎద్దేవాచేశారు. తాను ఇటీవల ఆ దేశాన్ని సందర్శించినప్పుడు సదరు చైనా గురువుల్లా రహస్య భేటీలు జరుపడం గానీ, రహస్య ఒప్పందాలు కుదుర్చుకోవడం గానీ చేయలేదన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై బుధవారం రాజ్యసభలో చర్చ సందర్భంగా.. ప్రథమ ప్రధాని నెహ్రూ, గత కాంగ్రెస్ ప్రభుత్వాలపై జైశంకర్ విరుచుకుపడ్డారు. ఏ దేశమైనా తనకు మేలు జరిగేలా, తన రాష్ట్రాలకు ఎక్కువ నీరు అందేలా ఒప్పందాలు చేసుకుంటుందని.. కానీ నెహ్రూ కుదుర్చుకున్న సింధూ జలాల ఒప్పందంతో నీళ్లపై మనకు హక్కే లేకుండా చేశారని.. పాకిస్థాన్‌లోని పంజాబ్‌కు 80% నీరివ్వడమే గాక ఆర్థిక సాయం కూడా అందించారని ధ్వజమెత్తారు. పాకిస్థాన్-చైనా బంధం గురించి రాహుల్ మాట్లాడుతున్నారని.. ఇది రాత్రికి రాత్రి ఏర్పడిన బంధం కాదని.. 1960ల నుంచే ఆ దేశాల నడుమ పరస్పర సహకారం ప్రారంభమైందన్నారు. తాను 41 ఏళ్లు దౌత్యవేత్తగా ఉన్నానని.. దీర్ఘకాలం చైనాలో రాయబారిగా కూడా పనిచేశానని.. అయినా తానేమీ చేయడం లేదని కొందరు అంటున్నారని ఆక్షేపించారు. 'ఇప్పుడు కొందరు చైనా గురువులు ఉన్నారు. వారికి ఆ దేశమంటే వల్లమాలిన అభిమానం. వారిలో ఒకరు (జైరాం రమేశ్) ఈ సభలో నా ముందే కూర్చుని ఉన్నారు. ఏకంగా 'చిండియా' అనే పదాన్నే కనిపెట్టారు. ఇంకో చైనా గురువు (రాహుల్) ఉన్నారు. ఆయనలా నేను ఒలింపిక్స్‌కు వెళ్లి చైనా నుంచి పాఠాలు నేర్చుకోలేదు. ప్రత్యేకమైన వ్యక్తిని కాకపోవడంతో ఆహ్వానం కూడా లేదు (యూపీఏ-1 హయాంలో 2008లో రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ బీజింగ్ ఒలింపిక్స్‌కు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు). అక్కడ వారెవరిని కలిశారు? చైనా వాళ్లనే కాదు.. ఇతరులతోనూ (పాకిస్థాన్ నేతలు) భేటీ అయ్యారు. ఒలింపిక్స్ క్లాస్‌రూంలో అన్నీ నేర్చుకున్నట్లు లేరు. దీంతో ఢిల్లీలో చైనా రాయబారి ఇంటికి వెళ్లి ప్రైవేటు ట్యూషన్లు చెప్పించుకున్నారు.

# భారత్‌పై 25 శాతం సుంకం

**రష్యా నుంచి ఆయుధాలు, చమురు కొంటున్నందుకు జరిమానా కూడా!**

**సుంకాల అమలు రేపటి నుంచే.. ఈసారి గడువు పొడించే ప్రసక్తే లేదు**

**ఇండియా మాకు మిత్రదేశమే అయినా.. భారీ సుంకాలు వేస్తోంది: ట్రంప్**

**తాజా సుంకాల ప్రభావాన్ని పరిశీలిస్తున్నాం: కేంద్ర ప్రభుత్వ వర్గాల వెల్లడి**

**2 దేశాలకూ లాభదాయకమైన ఒప్పందం కుదురుతుందని ఆశాభావం**

**మోదీ, ట్రంప్ మధ్య స్నేహంతో ప్రయోజనం లేదని తేలింది: విపక్షాలు**



వాషింగ్టన్, జూలై 30: రెండోసారి అధికారం చేపట్టినప్పటి నుంచి సుంకాల రంకెలేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత ఉత్పత్తులపై 255 సుంకం విధిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. శుక్రవారం (ఆగస్టు 1) నుంచి ఈ సుంకం అమల్లోకి వస్తుందని ప్రకటించారు. సుంకంతోనే సరిపెట్టలేదాయన.. రష్యా నుంచి చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకుగాను భారత్‌పై జరిమానా కూడా విధిస్తామని హెచ్చరించారు. అమెరికా విమోచన దినం పేరుతో ఈ ఏడాది ఏప్రిల్ 2న ఆయన భారత్‌పై 265 సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. అయితే.. భారత్ సహా పలుదేశాలపై సుంకాల అమలును 90 రోజులపాటు నిలిపివేస్తున్నట్టు ఆయనే ఏప్రిల్ 9వ తేదీన మరొక ప్రకటన చేశారు. అప్పటిదాకా.. చైనా వంటి కొన్నిదేశాలు మినహా మెజారిటీ దేశాలపై 10 శాతం సుంకం వసూలు చేస్తానని చెప్పారు. భారతదేశం తమకు మిత్రదేశమే అయినప్పటికీ.. ఆ దేశంతో అమెరికా చాలా సంవత్సరాలుగా పెద్దగా వ్యాపారం చేయలేకపోయిందని ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమమైన 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. "ఎందుకంటే భారత్ విధించే సుంకాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. ఇతరదేశాలతో పోలిస్తే భారత్ అత్యంత కఠినమైన, గర్హనీయమైన ఆర్థికేతర పన్ను అడ్డంకులను విధించే దేశం" అని ఆయన ఆ పోస్టులో వివరించారు. "అంతేకాదు.. వారు (భారత్) ఎల్లప్పుడూ తమకు కావాల్సిన సైనిక పరికరాల్లో ఎక్కువ భాగం రష్యా నుంచే కొనుగోలు చేస్తారు. రష్యా నుంచి ఇంధనాన్ని కొనుగోలు చేసే అతిపెద్ద దేశాల్లో చైనాతో పాటు భారత్ కూడా ఉంది. ఇదంతా కూడా.. ఉక్రెయిన్‌లో రష్యా సాగిస్తున్న మారణకాండను నిలువరించాలని అందరూ అనుకుంటున్న వేళ జరుగుతోంది. ఇది మంచిది కాదు. అందువల్ల భారత్ ఉత్పత్తులపై 25% సుంకాలు, అదనంగా జరిమానా విధిస్తాం. ఇవి ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయి." అని తేల్చిచెప్పారు. "ఆగస్టు ఒకటి అంటే.. ఆగస్టు ఒకటే. ఈసారి ఆ గడువును పొడిగించే ప్రసక్తే లేదు." అని హెచ్చరించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ట్రంప్.. వాణిజ్యంతోపాటు.. భారత్ 'బ్రిక్స్'లో భాగం కావడం కూడా 25% సుంకాల నిర్ణయానికి ఒక కారణమని తెలిపారు. బ్రిక్స్.. అమెరికా వ్యతిరేక కూటమి అని, అది డాలర్‌పై దాడి చేస్తోందని.. ఎవరైనా సరే, డాలర్‌పై దాడి చేయడాన్ని తాము అనుమతించబోమని ఆయన వ్యాఖ్యానించారు. "ప్రధాని మోదీ నా స్నేహితుడే. కానీ.. వాణిజ్యకోణంలో చూస్తే వారు (భారత్) మాతో పెద్ద ఎత్తున వ్యాపారం చేయట్లేదు.

## కాళేశ్వరం రుణాలను రీషెడ్యూల్ చేయండి

**వడ్డీ రేటు తగ్గించి.. కాలపరిమితిని పెంచండి : ఉత్తమ్**



హైదరాబాద్/న్యూఢిల్లీ, జూలై 30: కాళేశ్వరం ఇరిగేషన్ కార్పొరేషన్‌కు ఇచ్చిన రుణాలను రీషెడ్యూల్ చేయాలంటూ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) సీఎండీ జితేంద్ర శ్రీవాస్తవను నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలో జితేంద్ర శ్రీవాస్తవతో ఆయన భేటీ అయ్యారు. రూ.16 వేల కోట్ల రుణాలను కాళేశ్వరంలోని ఎలక్ట్రో మెకానికల్ కాంపోనెంట్ కోసం ఇచ్చారని, రుణాలను తక్కువ వ్యవధిలో అధిక వడ్డీతో కట్టాల్సి ఉండటంతో నిధులన్నీ రుణ చెల్లింపులకే పోతున్నాయని మంత్రి నివేదించారు. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా గాడిన పడుతున్న తెలంగాణకు ఇది ఇబ్బందిగా మారుతోందన్నారు. వడ్డీరేట్లను తగ్గించి రుణ చెల్లింపు కాలపరిమితిని పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై జితేంద్ర శ్రీవాస్తవ సానుకూలంగా స్పందించారు. ఇక ముమ్ముందు తీసుకోబోయే రుణాలను తక్కువ వడ్డీకే ఇస్తామని ఆర్ఈసీ హామీనిచ్చినట్లు మంత్రి తెలిపారు.

## గురుకుల విద్యార్థుల గోస కనిపించడం లేదా రేవంత్..!

**మీనాక్షి.. విద్యార్థుల పాదయాత్రపై దృష్టిపెట్టండి: హరీశ్‌రావు**



హైదరాబాద్, జూలై 30: పరిపాలనను గాలికి వదిలేసి నిత్యం రాజకీయాలుచేసే రేవంత్‌రెడ్డి, కాంగ్రెసకు గురుకుల విద్యార్థుల గోస కనిపించకపోవడం అమానవీయమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. స్థానిక ఎన్నికల రాజకీయం కాదు.. రాష్ట్రంలో దిగజారుతున్న గురుకుల వ్యవస్థను సీఎం కాపాడాలని బుధవారం 'ఎక్స్' వేదికగా ఆయన డిమాండ్ చేశారు. ప్రశ్నించిన వారిపై, ప్రతిపక్షాలపై జులుం ప్రదర్శించే రేవంత్.. తమ సమస్యలు పరిష్కరించాలంటూ పాదయాత్ర చేస్తున్న అలంపూర్ గురుకుల విద్యార్థులకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. చదువుకునే పిల్లలు పట్టెడన్నం, తాగునీళ్ల కోసం పాదయాత్రలు చేసే దుస్థితి కల్పించారని, ఇది మీ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసం మరోసారి పాదయాత్ర డ్రామాలు మొదలుపెడుతున్న కాంగ్రెస్.. గురుకుల విద్యార్థుల పాదయాత్రలపై ముందుగా దృష్టిసారించాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు సూచించారు. తరగతి గదుల్లో ఉండాల్సిన భావిభారత పౌరులను నడిరోడ్డు ఎక్కించిన చరిత్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదని, ముందు దీనికి పరిష్కారం చూపాలని ఆమెను కోరారు. పోలీసుల ను పెట్టి, బలవంతంగా డీసీఎంలలో విద్యార్థులను తరలించిన నీచమైన చరిత్ర ఈ ఇందిరమ్మ రాజ్యానిదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తా నుంచి పాదయాత్రగా వెళ్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు ఇవ్వాలనుకున్న విద్యార్థులకు తక్షణం పరిష్కారం చూపించాలన్నారు. రేవంత్ ఇప్పటికైనా కళ్లు తెరవాలని, రోజురోజుకీ పతనమవుతున్న గురుకుల వ్యవస్థను గాడిన పెట్టాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలి

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్**




**తొవ్వ, మహబూబాబాద్, ప్రతినిధి, జులై 30:**
వానాకాలం సీజన్లో రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతూ... రాష్ట్రానికి కేంద్రం నుండి 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయిస్తే 6.60 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేశారు. 4,23 లక్షల టన్నుల యూరియా లోటు ఏర్పడిందని అన్నారు. వానాకాలం సీజన్ కొనసాగుతుందని, రైతులు నారుమళ్ళు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, రైతులకు అవసరమైన యూరియా, డి ఏ పి, పురుగు మందు, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచాలని కోరారు. దొడ్డు రకం యూరియాను రైతులకు అందించాలని కోరారు. యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీ ధరలకే యూరియా అమ్మకాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు తగ్గించుకోవాలని ప్రయత్నాలు చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకుని సబ్సిడీలను పెంచాలన్నారు. ఆయకట్టు పరిధిలోని రైతులు నారుమళ్లు పోసుకుంటున్నారని ప్రభుత్వం వెంటనే ఎస్.ఆర్.ఎస్.పి కాలవకు సాగు నీటిని విడుదల చేయాలని కోరారు. నీటి విడుదల పై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న రైతు రుణమాఫీ ని అమలు చేయాలన్నారు. బ్యాంకుల్లో వెనక్కి వెళ్లిన రుణమాఫీ డబ్బులను తిరిగి రైతులకు ఇప్పించి ఇబ్బందులను తొలగించాలన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్, సహాయ కార్యదర్శులు మార్టినేని పాపారావు, కందాల రమేష్, మలేదీ కోటయ్య, జిల్లా నాయకులు బొబ్బ ఉపేందర్ రెడ్డి, నిరుడు జలంధర్, జోగ్య నాయక్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు డ్వాక్రా మహిళలకు మంజూరు చేయాలి

**తొవ్వ, మహబూబాబాద్, ప్రతినిధి, జులై 30:**
ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన డ్వాక్రా మహిళలకు మంజూరు చేయాలని సీపీఐ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి నిరసన తెలిపారు. అనంతరం మెప్మా అధికారి విజయకు వినతి పత్రం సమర్పించారు. నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ, భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) ల ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి లు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరై డాక్రా గ్రూపులలో ఉన్న మహిళలందరికీ ప్రభుత్వం ఇస్తామన్న రెండు లక్షల రూపాయల డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన కొంత మంది నిరుపేదలు పెట్టుబడి పెట్టలేక ఇల్లు నిర్మించలేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం గమనించి ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి డ్వాక్రా గ్రూపులలో ఉన్న మహిళలు ఎవరికైతే ఇందిరమ్మ ఇల్లు వచ్చాయో వారికి ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్న డ్వాక్రా మహిళలందరికీ రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎవరైతే డ్వాక్రా గ్రూపులలో ఉన్నారో వారికి ఎటువంటి కొర్రీలు పెట్టకుండా బ్యాంకు



వారు స్త్రీ నిధి, ఇతర పద్ధతిలో రెండు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.- స్పందించిన మెప్మా అధికారి విజయ. అర్హులై, ఇల్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్న వారికి డ్వాక్రా గ్రూప్ సభ్యులకు రెండు లక్షల రూపాయలు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. డ్వాక్రా సభ్యులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నవీన్, చింతకుంట్ల వెంకన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు వెలుగు శ్రవణ్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి,!జలగం ప్రవీణ్, చిలువేరు వికాస్, ఎర్రోజు పద్మ, కవిత రాంప్రసాద్, డి రమేష్, బోళ్ల భద్రయ్య, జూలకంటి వేణు, శారద, నవీన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాం చెరువు వద్ద స్మశాన వాటికను నిర్మించాలి

**- సీపీఐ డిమాండ్**



**తొవ్వ, మహబూబాబాద్, ప్రతినిధి, జులై 30:**
సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, 27వ,వార్డు కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్ నిజాం చెరువు వద్ద స్మశాన వాటిక నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) ఆధ్వర్యంలో మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, 27వ వార్డు శాఖ కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్లు మాట్లాడుతూ... అనేక సంవత్సరాలుగా పాత బజార్ బస్టాండు, హనుమంతుని గడ్డ, బెస్త బజారు, రజక బజారు ప్రాంత ప్రజలకు అవసరంగా ఉన్నటువంటి నిజాం చెరువు స్మశాన వాటికను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు, దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే దుఃఖ సంద్రంలో కుటుంబం ఉన్న పరిస్థితులలో అంత్యక్రియలు పెద్ద సమస్యగా మారాయని గతంలో స్థానిక ప్రజల డిమాండ్ మేరకు రెవెన్యూ అధికారులు 10 గుంటల భూమిని కేటాయించి మున్సిపల్ అధికారులకు అప్పగించారని ఆ తరువాత మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ శంకుస్థాపన చేసి శిలాఫలకం వేసి30 లక్షల నిధులు మంజూరు చేశారమని ప్రజలను మభ్య పెట్టారు. నేటికీ ఆ కార్యాచరణ రూపు దాల్చలేదని క్రమంగా స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురవుతుందని దీనిని కాపాడవలసిన అవసరం మున్సిపల్ అధికారులకు ఉందని తెలిపారు. వెంటనే దాని పూర్వపరాలు పరిశీలించి స్మశాన వాటిక నిర్మాణం చేపట్టాలని, లేనిచో అన్ని కుల సంఘాలను కలుపుకొని వెళ్లి సమస్యను పరిష్కారం దిశగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు రేశ పల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, ఆబోతు అశోక్ యాదవ్, జలగం ప్రవీణ్, గోపు దుర్గాప్రసాద్, పులిగుజ్జయిలయ్య, పుచ్చ బాలకృష్ణ, జూలకంటి వేణు , కాడ బోయిన రంజిత్, మారబోయిన నరసయ్య, అక్కినపల్లి శ్రీధర్, పులిగుజ్జ నవీన్, భాధావత్ రాంప్రసాద్, వికాస్, డోనికేని రమేష్, శారద, బోళ్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో గుండెల నిండా ధైర్యం

**- సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం**

**- యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేష్ నాయక్**



**తొవ్వ,కేసముద్రం, జులై 30:**
కేసముద్రం మండల కేంద్రంలోని పీక్ల తండా గ్రామపంచాయతీ పరిధి బోడగుట్ట తండాలో మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు గుగులోతు నరేష్ నాయక్ కొబ్బరికాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సంతోషం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారుల దీవెనలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయని అన్నారు. మనసుంటే మార్గం ఉంటుంది, పేదవాడికి ఏది ముందు అవసరమో అది ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వ ఇండ్ల పథకం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకి అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతోందని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఒక సైనికునిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుగులోత్ బిచ్యా నాయక్, జగ్న నాయక్, గుగులోత్ భీమా,ఇందిరమ్మ లబ్ధిదారులు, మేస్త్రి, తండావాసులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ పోరాట కేసులు ఎత్తివేయాలి

**- గుడిసె వాసులకు పట్టలు ఇవ్వాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్**




**తొవ్వ ,మహబూబాబాద్, ప్రతినిధి, జులై 30**
భూ పోరాటంలో పాల్గొన్న వారిపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ..సివిల్ కోర్టులో గుడిసె వాసులపై 2023 లో అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపి అనేక సార్లు గుడిసెలను తొలగించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు భూ పోరాటం కొనసాగుతూనే ఉంది. నాయకులు, గుడిసె వాసులు అనేక సార్లు జైలుకు వెళ్లారు. కేసులు మాత్రం కోర్టులో నడుస్తూనే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు గుడిసే వాసులకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్, టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు,పట్టణ కమిటి సభ్యులు తోట శ్రీనివాస్, బూర్గుల లక్ష్మణ్ తో సహా భూ పోరాటంలో కేంద్రం లోని జైలుకు వేళ్లిన మహిళలు పాల్గున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



**తొవ్వ, కేసముద్రం, జూలై 30:**
మహబూబాబాద్ కేసముద్రం మండలానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్ - సుహాసిని దంపతుల కుమార్తె దివ్య- ప్రసాద్ ల వివాహ వేడుకలు బుధవారం నాడు హైదరాబాద్ లోని నైనా కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రావుల జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి,రావుల రవిచందర్ రెడ్డి, హరిష్ నాయక్,సట్ల వెంకన్న, చిలువేరు సమ్మయ్య గౌడ్, వీరు నాయక్, భానోత్ వెంకన్న, బిర్రు వెంకన్న, కొంరెడ్డి రవీందర్ రెడ్డి, ఘనపారపు రమేష్, కమటం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఆర్థికసాయం అందజేత



తొవ్వ, కేసముద్రం, జూలై 30:
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండా (ఎస్టీ కాలనీ)లో తల్లి లేని నిరుపేద కుటుంబానికి చెందిన గుగులోత్ వీరన్న-సునీత దంపతుల కుమార్తె అయిన గుగులోత్ అంజలికి నేడు పెళ్లి.ఐదు సంవత్సరాల కిందట తన తల్లిని కోల్పోయింది. అప్పటి నుంచి తండ్రి సంపాదన మీదే కుటుంబం నడుస్తుంది.తండ్రి రోజువారి కూలిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.తన కూతురి పెళ్లి ఖర్చులు కూడా పెట్టలేని పరిస్థితిలో ఉన్నదని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి పెళ్లి అనంతరం జరిగే రిసెప్షన్ (విందు)కు 18 వేల విలువగల వంట సోమాగ్రిను బుధవారం అంజలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు యువత సిద్ధం కావాలి

## స్థానిక సంస్థల్లో యువతకు పెద్దపీట వేయాలి - మండల యూత్ అధ్యక్షులు డాక్టర్ దడిగల శరత్



**తొవ్వా న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 30,**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని మండల యూత్ అధ్యక్షులు డాక్టర్ దడిగల శరత్ అన్నారు, బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్ద పీట వేయాలని ఆయన మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం ను, జిల్లా నాయకులను కోరినట్లు తెలిపారు. ఇప్పటికే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్ర పభుత్వం పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని ఆయన కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో మండల నాయకులు గ్రామస్థాయి నుంచి నివేదికలు తెప్పించుకొని ఏ ఏ గ్రామంలో ఎవరిని నియమిస్తే బాగుంటుందని ఇప్పటినుంచి అన్వేషణ చేస్తే బాగుంటుందని ఆయన మండల నాయకులను కోరారు. గ్రామాలలో యువతకు ఎక్కువ ఫాలోయింగ్ ఉందని పార్టీ కార్యక్రమాలను యువతే ప్రజల్లోకి తీసుకెళ్తుందని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో అనుభవజ్ఞులైన వారికి సీట్లు ఇచ్చి గెలిపించుకోనే దిశగా కసరత్తు చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ బాధ్యత అప్పజెప్పిన శిరసా వహించి పని కర్తవ్యం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# బిజెపి పార్టీలో భారీగా చేరికలు

## -బిజెపి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు

**బయ్యారం,తోవ్వ,జులై 30.**
బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కు మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా సత్యనారాయణపురం గ్రామ సరిహద్దులో ఇల్లందు - మహబూబాబాద్ ప్రధాన రహదారి పై పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి మాజీ జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు పూలబోకేలు ఇచ్చి శాలవాలతో స్వాగతం పలికారు.రాష్ట్ర అధ్యక్షుడు షెడ్యూల్లో భాగంగా సత్యనారాయాపురం గ్రామంలో పార్టీ చేరికలకు కొంత సమయం వెచ్చించినా,సమయాభావం వల్ల అధ్యక్షుడు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి తన వాహనంలో షెడ్యూల్ ఆలస్యం కావడంతో అత్యవసరంగా వెళ్లవలసి వచ్చినట్లు,మరోసారి వీలు చూసుకొని బయ్యారం పర్యటనకు వస్తానని మాజీ జిల్లా అధ్యక్షునికి ఎలమంచిలి వెంకటేశ్వరరావుకు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుని సమక్షంలో పార్టీలో చేరాలని అనుకున్న నాయకులకు,కొంతమందికి కొంత నిరాశ కలిగి అక్కడినుండి వెళ్ళిపోయారు. అనంతరం మాజీ జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వెంకటేశ్వరరావు సమక్షంలో, బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నుండి పలువురు నాయకులు,మాజీ సర్పంచ్ లు ముఖ్య నేతలు,గంధంపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుగులోత్ శ్రీనివాస్ నాయక్,వెంకట్రాంపురం మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ నుంచి బిజెపి పార్టీలో చేరి పార్టీ కండువా కప్పుకున్నారు.బయ్యారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి,



ఆధ్వర్యంలో ఇర్సులాపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి రేఖా ఉప్పలయ్య,బీరోని మడవ గ్రామం నుండి లూనావత్ శ్రీను,ఇతర గ్రామాల నుండి ధారావత్ వినోద్ తో పాటు పెద్ద ఎత్తున సుమారుగా 150 మంది కుటుంబాలు సంబందించిన కార్యకర్తలు బీజేపీ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు దాసరి క్రాంతి కుమార్,వన్నం రామారావు ,కుడియాల చంద్రయ్య,బిజ్జ కనకయ్య,ఆడపు జయ్ ప్రసాద్ ,నాద్దునురి మంగమ్మ,పోలేబోయిన నరేష్,బానోత్ రమేష్,డెరంగుల రాంబాబు,బొల్లి రామ్మూర్తి,సూర్నపాక విజయ,జెర్రీపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో పురాతన మహాదేవుని ఆలయంలో గుప్త నిధుల తవ్వకాల కల కలం

**బయ్యారం,తోవ్వ,జులై 30.**
బయ్యారం మండల పరిధిలో పురాతన రెండు మహాదేవుని ఆలయాలు ఉన్నాయి.ఒక ఆలయం వెనుక ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తులు,గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు,ఆలస్యంగా వెలుగులోకి వచ్చి కలకలం రేపుతుంది.స్థానికులు,రైతులు తెలిపిన వివరాల ప్రకారం బయ్యారం మండల కేంద్రంలో మహాదేవుని ఆలయ ప్రాంతం, హిందూ స్మశాన వాటిక ఉన్న ప్రదేశం దగ్గర అటువైపు రాత్రి సమయంలో ఎవరు రారని గమనించిన,కొంతమంది గుప్త నిధుల వేటగాళ్లు మొక్క జొన్న చేనులో నుండి రోడ్డు పక్కన ఉన్న మహాదేవుని ఆలయంలో గుప్తనిధుల కోసం,గత మూడు రోజుల క్రితం తవ్వకాలు చేపట్టినట్లు స్థానికులు తెలిపారు.ఆలయం పక్కన రైతులు అక్కడ పరిస్థితిని గమనించి,గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన విషయాన్ని గ్రామస్తులకు తెలియజేయ్యడంతో



గుప్తనిధుల విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది.ఆలయ వెనక భాగంలో గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు చేపట్టినట్లు తెలుస్తుంది. గుప్తనిధుల కోసం చేపట్టిన తవ్వకాలు అసంపూర్తిగా జరిగినట్లు స్థానికులు గుర్తించారు.దుండగులు వెంట తెచ్చిన జెసిబి వాహనంతో ఆలయ వెనక భాగంలో తవ్వకాలు చేసి,పెద్ద బండ రాళ్లు తీయడం సాధ్యం కాక మధ్యలోనే,తవ్వకాలు వదిలేసి వెళ్లిపోయినట్లు రైతులు ,గ్రామస్తుల నుండి ఆరోపణలు వెలువడుతున్నాయి.గుప్త నిధులు తవ్వకాలు జరిపి వెళ్లే క్రమంలో స్మశాన వాటికలో స్నానాల కోసం ఉపయోగించే బోర్ వెల్ ను జెసిబి ధ్వంసం చేసినట్లు స్థానికులు ద్వారా తెలుస్తుంది.ఇల్లందు మహబూబాబాద్ హైవే పై ఉన్న సీసీ టీవీ ఫూటేజ్ ను పరిశీలిస్తే దుండగులు ఉపయోగించిన జేసీబీ ఎక్కడిది అనే విషయం తెలుస్తుందని స్థానికుల మాట.గుప్త నిధులు తవ్వకాలు జరిపిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని పలువురు వేడుకుంటున్నారు.

# సైనిక్ స్కూల్లో పదవీ విరమణ మహోత్సవం

## ప్రిన్సిపాల్ గట్ల .సురేందర్







**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూలై,30:**
స్థానిక అశోక్ నగర్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ ఎడమ ఉప్పలయ్య పదవీ విరమణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు సభ కు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గట్ల సురేందర్ తెలియజేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీ డి .ఎస్. వెంకన్న, డిప్యూటీ సెక్రెటరీ, గురుకులం, హైదరాబాద్ విచ్చేసి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఒక మారుమూల గ్రామంలో జన్మించిన శ్రీ ఎడమ ఉప్పలయ్య ఒక అత్యుత్తమ సైనిక పాఠశాల ప్రిన్సిపల్ స్థాయికి ఎదగడం చాలా గర్వించాల్సిన విషయమని,విద్యార్థులు ఉప్పలయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని లక్ష్యం కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తన 22 సంవత్సరాల సర్వీసులో ఎక్కువ కాలం ఆదిలాబాద్ మారుమూల గ్రామాల్లో పనిచేసి ఎందరో పేద గిరిజన విద్యార్థుల ను అత్యుత్తమంగా మార్చారని, నేటి ఉపాధ్యాయులు ఉప్పలయ్య గారిని స్పూర్తిగా తీసుకొని విద్యార్థులకు అంకిత భావంతో సేవలందించాలని తెలియజేశారు. సమావేశానికి హాజరైన హరి సింగ్, ఆర్ సి ఓ ములుగు శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ ఎటునాగారం,నారాయణ నాయక్, ప్రిన్సిపల్ రెడ్యాలా సంగీత్ సాగర్ , ప్రిన్సిపాల్ నర్సంపేటబీ కుమార్, రిటైర్డ్ డిగ్రీ లెక్చరర్బీ గురుకుల ఉపాధ్యాయ సంఘం నాయకులు ముత్తయ్య, తిలక్, బాలు మహేంద్ర మరియు బంధుమిత్రులు ఉప్పలయ్య గారి రిటైర్మెంట్ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. చివరగా కళాశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు అతిథులు పదవి విరమణ పొందిన ప్రిన్సిపాల్ శ్రీ యడం ఉప్పలయ్య ను సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# డ్రోన్ యంత్రం ద్వారా పిచికారి

## వ్యవసాయ శాఖ అధికారి భోగ.శ్రీనివాస్





**తొవ్వ, ప్రతినిధి,ఖానాపూర్, జూలై,30:**
ఇండియన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్ కో-ఆపరేటివ్ లిమిటెడ్ ( ఇఫ్కో) మరియు వ్యవసాయ శాఖ, ఖానాపూర్ మండలం సంయుక్త ఆధ్వర్యంలో బుధరావుపేటగ్రామంలో,బండి కరుణాకర్ రైతు యొక్క ఒక ఎకరం పొలంలో, అర లీటరు నానో ద్రవరూప డిఏపిని , క్షేత్ర ప్రదర్శనలో భాగంగా, డ్రోన్ యంత్రం ద్వారా పిచికారి చేయడం జరిగింది. రైతు 29.07.2025 రోజున ఒక ఎకరం వరి నాటు వేయడంజరిగింది. క్షేత్రంలో అడుగుమందుగా గుళికల రూపంలో ఉన్న డిఏపి గాని , సింగిల్ సూపర్ ఫాస్పేట్ గాని వాడకుండా, ఇఫ్కో కంపెనీకి చెందిన ద్రవరూపనానోడిఏపిని డ్రోన్ యంత్రం ద్వారా పిచికారి చేయడం జరిగింది. ఇట్టి ద్రవరూప నానో డీఏపీ గాని, యూరియా గాని వాడడం వల్ల భూసారం దెబ్బ తినకుండా, మిత్ర పురుగులకు హాని కలగకుండా, పర్యావరణం పరిరక్షించబడి, మేలైన నాణ్యమైన పంట దిగుబడి వచ్చును. ఇలాంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అలవర్చుకోవాలి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి, బుధరావుపేట క్లస్టర్ రాజ్ కుమార్, ఇఫ్కో ప్రతినిధి కన్నె శ్రీను, బండి కరుణాకర్, పసునూరి నర్సయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

# తలసాని గొర్రెల స్కామ్ కేసు దర్యాప్తులో హైదరాబాద్‌లోని ఎనిమిది ప్రాంతాల్లో ఈడీ దాడులు



**తొవ్వ : 30 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**
పూర్తి వివరాల్లోకి వెళితే గొర్రెల పెంపకం కుంభకోణానికి సంబంధించి బుధవారం హైదరాబాద్ అంతటా ఎనిమిది ప్రదేశాలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహించింది.ఈ సోదాల్లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్‌కు OSD అయిన జి కళ్యాణ్ సహా అనేక మంది నిందితులకు సంబంధించిన స్థలాలు ఉన్నాయి. అవినీతి నిరోధక శాఖ (ACB) నమోదు చేసిన FIRలలో ఒకదానిలో కళ్యాణ్ పేరు కూడా ఉంది. ACB దాఖలు చేసిన FIR\ ఆధారంగా, మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA) కింద ED దర్యాప్తు ప్రారంభించింది.గొర్రెల కోసం కేటాయించిన నిధులను పక్కదారి పట్టించినట్టు గుర్తించిన అధికారులు.2017లో ప్రారంభించబడిన తెలంగాణ ప్రభుత్వ గొర్రెల పంపిణీ (SRDS), యాదవులకు యూనిట్‌కు 20 గొర్రెలు మరియు ఒక పొట్టేలును సరఫరా చేయడం లక్ష్యంగా పెట్టుకుంది, దీనికి 75% సబ్సిడీ మద్దతు ఉంది. పథకం ప్రారంభ దశలో 1 కోటి గొర్రెలను పంపిణీ చేసినట్లు సమాచారం. అయితే, పెంచిన సేకరణ బిల్లులు, నకిలీ రవాణా రికార్డులు మరియు బినామీ ఖాతాల ద్వారా గణనీయమైన మొత్తాలను దుర్వినియోగం చేసినట్లు తరువాత దర్యాప్తులో తేలింది. అవినీతి నిరోధక శాఖ ఈ కుంభకోణం విలువ దాదాపు ?700 కోట్లుగా అంచనా వేసింది.దర్యాప్తు ఆధారంగా, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య (TSSGDCF) మాజీ మేనేజింగ్ డైరెక్టర్ సబావత్ రామచందర్ మరియు అప్పటి మంత్రికి గతంలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (OSD)గా పనిచేసిన జి. కళ్యాణ్ కుమార్‌తో సహా అనేక మంది ప్రభుత్వ అధికారులపై ACB కేసు నమోదు చేసింది. నకిలీ బ్యాంకు ఖాతాలు మరియు షెల్ విక్రేతలను ఉపయోగించి ఈ పథకానికి ఉద్దేశించిన నిధులను ఎలా స్వాహా చేశారో FIRలు హైలైట్ చేశాయి.జూన్ 2024లో, ED మనీలాండరింగ్ కేసును నమోదు చేసి, పశుసంవర్ధక శాఖ మరియు TSSGDCF నుండి లబ్ధిదారుల జాబితాలు, విక్రేత వివరాలు, రవాణా రికార్డులు మరియు చెల్లింపు ఫైళ్లతో సహా పత్రాలను సేకరించడం ప్రారంభించింది. అప్పటి నుండి ED కీలక అధికారులను ప్రశ్నించింది మరియు ప్రజా నిధుల లాండరింగ్‌కు సంబంధించి అనుమానితులను గుర్తించడానికి ఆర్థిక ప్రవాహాలను పరిశీలించడం ప్రారంభించింది.

## స్మశాన వాటిక ఆక్రమించుకు న్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు వినతిపత్రం అందజేత



**తోవ, ప్రతినిధి, చెన్నారావుపేట, జూలై,30:**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన స్మశాన వాటికను కొంతమంది ఆక్రమించుకొని దున్నుకున్న దాని గురించి నర్సంపేట ఆర్డిఓ గారికి వినతి పత్రము అందజేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ పెద్దలు బర్ల దేవదాసు వినతిపత్రం ఇస్తూ 19 71లో అప్పటి కలెక్టర్ మాధవరావు గారు ఇచ్చినటువంటి భూమి గత 50 సంవత్సరాలుగా మా గ్రామంలో మృతి చెందిన కుటుంబాలను అధిస్థలంలో సమాధులు చేసే వారం అదే విషయం గురించి చెన్నారవుపేట గ్రామానికి చెందిన బొంత భూపాల్ బొంత కుమారు బొంత సురేష్ అనేవారు సమాధులను చెడగొట్టి భూమిని ఆక్రమించుకుని పంటలు వేస్తున్నారు అదే విషయం గురించి గతంలో ఆర్డీవో గారికి తాసిల్దార్ గారికి పలు వినతి పత్రాలు అందజేయడం జరిగింది అటు విషయం గురించి మాకు గ్రామస్తుల సమక్షంలో ఉన్నటువంటి భూమిని సర్వేయర్ ద్వారా సర్వే చేయించడం జరిగింది అయినా కూడా వారు అసైన్డ్ కమిటీ పట్టాలో లేకున్నా వారికి పట్టా ఇవ్వడం జరిగింది పలుమార్లు ఇదే విషయం గురించి అధికారులకు తెలియజేయడం జరిగింది కాబట్టి అట్టి వారి పట్టాలను వ రద్దుచేసి భూమిని మా యొక్క ఎస్సీ కాలనీకి అందించాలని ఆర్డీవో గారిని తాసిల్దార్ గారిని కోరడం జరిగింది.ఈ కార్యక్ర మంలో కందిక సునీల్ కుమార్, నర్మెట సాంబయ్య .కన్నం ప్రభాకర్ .దళిత సంఘాల నాయకులు నర్మేట యాదగిరి. సాధు నర్సింగారావు. ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్ కుమార్. కందిక పృధ్వీరాజ్. ఆకులపల్లి రమేష్ .తీగల అశోక్ కుమార్ ఆకుల పెల్లి అజయ్. యూత్ ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్ ఆకులపల్లి కనకయ్య. ఆకలపల్లి సురేష్ బారపాక నవీన్ .తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులధరలు, స్టాకు వివరాలను బోర్డుల్లో పొందుపరచాలి

### జిల్లా వ్యవసాయ అధికారి ఏ శ్రీనివాసరావు

**తొవ్వ, నెల్లికుదురు, జులై 30**
ఎరువులు విక్రయించే షాపుల యజమానులు రైతులందరికీ తెలిసే విధంగా ధరల వివరాలు, స్టాకు వివరాలను బోర్డుల్లో పొందుపరచాలని జిల్లా వ్యవసాయ అధికారి ఏ శ్రీనివాసరావు సూచించారు. బుధవారం మండలంలోని పలు ఎరువులు షాపులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ను ఆగ్రో రైతు సేవా కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి ఎస్. కె యాస్మిన్ తో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ లో భాగంగా ఎరువుల నిల్వలను,ఈ పాస్ మెషిన్ లో గల స్టాక్ వివరాలు, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించడం జరిగింది.. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎరువుల డీలర్స్ ఎమ్మార్పీ రేటుకే ఎరువుల ను రైతులకు విక్రయించాలని ఎరువులను అధిక ధరల కు అమ్మిన కృతిమ కొరత సృష్టించినా సంబంధిత డీలర్స్ పైన కఠిన చర్యలు తీసుకోవడం ఫెర్టిలైజర్ లైసెన్స్ ను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు ..రైతులు అవసరం మేరకు యూరియా ఎరువు ను వాడాలని అధికముగా వాడటం వల్ల భూ సారం దెబ్బతిని భవిష్యత్తు కాలంలో పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని ఆదే విధంగా వాతావరణం కలుషితం అవుతుందని సూచించడం జరిగింది..



రైతులు నానో యూరియా వాడటం వల్ల పర్యావరణానికి మేలు చేస్తుందని పంటకి లాభసాటి గా ఉంటుందని సూచించారు.. మండలం లోని రైతులకు కావలసిన యూరియా అందుబాటులో ఉంటుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,యూరియా కావలసిన రైతులు తమ సొసైటీ పరిధి లో తీసుకోవాలని సూచించారు.

## రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

### మేష రాజు పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వెలిశాల దేవేందర్ రావు



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 30**
రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ గృహాల నిర్మాణం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అనిగ్రామ శాఖ అధ్యక్షులు వెలిశాల దేవేందర్ రావు అన్నారు. బుధవారంమండలంలోని మేచరాజు పల్లి లో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కూడలిలో రేషన్ కార్డులను లబ్ధిదారులకు రేషన్ డీలర్ల లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ దేగల వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ కొయ్యేడీ కేదారి గౌడ్, సీనియర్ నాయకులు గండు వీరయ్య గౌడ్, మాజీ అధ్యక్షులుపడకంటి వెంకటేశ్వర్లు లతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పారదర్శకంగా ప్రజలకు అందిస్తుంది అన్నారు. గ్రామంలో నిరుపేదలైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డు అందించడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని కోరారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డిల సహకారంతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనికోరారు.?? ఈ కార్యక్రమంలో కారోబార్ దుబర్లసాయిలు, ఫీల్డ్ అసిస్టెంట్ యాకన్న, రేషన్ డీలర్లు కొయ్యేడి వెంకటేశ్వర్లు గౌడ్, పి. రమ, పర్నే శ్రీనివాసరెడ్డి, దేశ గాని వెంకన్న గౌడ్, జెరిపోతుల ఐలయ్య, బొమ్మ రాతి యాకన్న, సంగే యాకయ్య, లబ్ధిదారులు తదితరులున్నారు

## ఆగ్రో రైతు సేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ



**తొవ్వ,కేసముద్రం ,జూలై 30**
:మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాసరావు కేసముద్రం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధన్నసరి,సెల్ పాయింట్ ధన్నసరి మరియు ఆగ్రో రైతు సేవ కేంద్రం ధన్నసరి సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆ సెంటర్లలో ఉన్న యూరియా నిలువలు,స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు, గోదాం బ్యాలెన్స్,పి ఓ ఎస్ మిషన్ మరియు,స్టాక్ బోర్డు బాలన్స్ లను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సెల్ పాయింట్ ఇంచార్జ్ పైన తెలిపినటువంటి అన్ని రిజిస్టర్లు మరియు గోదాం బ్యాలెన్స్ ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు.రైతులకు పిఓఎస్ మిషన్ మరియు ఆధార్ కార్డు ద్వారా మాత్రమే యూరియా మరియు ఇతర ఎరువులను సప్లై చేయాలని వారు సూచించారు.ప్రతి రైతు విధిగా ఆధార్ కార్డు మరియు పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకువెళ్లి ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు ఆగ్రో రైతు సేవ కేంద్రాలు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా యూరియా మరియు ఇతర ఎరువులను పొందాలని అదేవిధంగా ప్రైవేటు వ్యాపారుల వద్ద యూరియా అందుబాటులో ఉన్నందున రైతులు ఎవరు అధైర్య పడకుండా పంటకు కావలసిన మోతాదులో మాత్రమే యూరియాను వాడాలని అదేవిధంగా నానో యూరియాను రైతులు అలవాటు చేసుకుని పంటలలో పైపాటుగా పిచికారి చేసుకొని మంచి దిగుబడులు పొందాలని వారు సూచించారు డీలర్లు ఎవరైనా యూరియాను కృత్రిమ కొరత సృష్టించిన అధిక ధరలకు విక్రయించిన నిత్యావసర వస్తువుల చట్టం 1955 మరియు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.అనంతరం ధనసరి శివారులో ఉన్నటువంటి పత్తి మరియు వరి పంట క్షేత్రాలను పరిశీలించి ప్రస్తుతము పత్తిలో మొక్కజొన్నలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున రైతు సోదరులు కలుపు నివారణ చర్యలు చేపడుతూ పై పాటుగా రసం పీల్చే పురుగుల మందులను పిచికారి చేసి పత్తి మొక్కజొన్న మరియు వరి పంటలలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి.వెంకన్న, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో గోపాల మల్లారెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి కేసముద్రం డి. రాజేందర్,ఆగ్రో రైతు సేవ కేంద్రం ధన్నసరి నిర్వాహకులు డి. రాజు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత బస్ పాస్ కల్పించాలి

**విద్యార్థులను పట్టించుకోని ప్రభుత్వాలు**

**చింతం సిద్దు మాదిగ ఎం ఎస్ ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు**



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూలై,30:**
స్థానిక నర్సంపేట బస్ డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెస్ ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్ధూ మాదిగ మాట్లాడుతూవిద్యార్థులకు ఉచిత బస్ పాస్ కల్పించాలి జిల్లాలోని చదువుకునే విద్యార్థులు ఎక్కువగా పేదరిక కుటుంబాలకు చెందినవారు ప్రభుత్వం వారి వారి పార్టీల మేలుకొరకై ఎన్నో రకాల పథకాలు బడ్జెట్ల మాట్లాడుతున్నారు తప్ప విద్యార్థులను పట్టించుకునే సందర్భం లేకుండా పోయింది. వరంగల్ జిల్లాలోని ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుండి బస్సు ప్రయాణం ద్వారా చదువుకునే విద్యార్థులు ఎక్కువగా ఉన్నారు .వారికి ఉచిత బస్ పాస్ కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు ప్రశాంత్ శ్రీకాంత్ ప్రణయ్ నవీన్ దుర్గా తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి :జులై 30**
వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన కందుల శివాజీ ఒక చిన్న కంపెనీలో ఉద్యోగం చేస్తు న్నాడు. ప్రమాదవశాత్తు కంపెనీలలో గ్యాస్ లీకేజ్ ఐ పేలడం వలన తన శరీరం కాలి గాయాలవ్వడం వలన చికిత్స పొందుతున్నారు. బుధవారం రామంతపూర్ లో మ్యాట్రిక్స్ హాస్పిటల్ లో ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని డాక్టర్లతో మాట్లాడి, AJR ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వెంటనే AJR టీం సభ్యులని హాస్పిటల్ కి పంపించి వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో కెసిఆర్ పేరు

**కెసిఆర్ పై అభిమానంతో నారు కట్టలతో పేరు**

**టిఆర్ఎస్వి యూత్ నాయకులు బానోతు రమేష్**




**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 30,**
కెసిఆర్ పై అభిమానంతో వరి నారుమడి లో నారు కట్టలతో కేసీఆర్ పేరు వినూత్న రీతిలో ప్రదర్శించడం ప్రజలను కూలీలను ఆకర్షించినట్లు టిఆర్ఎస్ యూత్ నాయకులు బానోతు రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని కంచర్లగూడెం గ్రామంలో భానోత్ రమేష్ పొలంలో నారు కట్టలతో కేసీఆర్ పేరు రాసి తన అభిమానాన్ని చాటుకున్నారు. కురవి మండలం లోని కంచర్ల గూడెం గ్రామవాసి అయిన బానోతు రమేష్ మొదటి నుంచి రెడ్యానాయక్ అంటే అంతు లేని అభిమానం, ప్రాణం, టిఆర్ఎస్ పార్టీ అన్న కేటీఆర్ కెసిఆర్ అంటే ఆకాశానికి హద్దులు లేని, అంతులేని అభిమానం. ఆ అభిమానాన్ని వినూత్న రీతిలో ప్రదర్శించి తన అభిమానాన్ని చాటుకున్నారు. కూలీలు మహిళలు రైతులు నాయకుల పై అభిమానం ఉండొచ్చు మరీ ఇంత పిచ్చా అని అన్నవారు లేకపోలేదు, అని ప్రజలు చర్చించుకుంటున్నారు. టిఆర్ఎస్ పార్టీలో ఉండి కెసిఆర్, కేటీఆర్, రెడ్యా నాయక్ లపై అంతులేని అభిమానాన్ని పెంచుకున్న ఆయన తన గ్రామంలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలను ఇంకొక పార్టీ వైపు కన్నెత్తి చూడకుండా వారికి ఇబ్బందులు కలగ కుండా చూసుకుంటూ ఉన్నట్లు ప్రజలు అంటున్నారు. ఇలాంటి అంతులేని అభిమానం ఉన్న కార్యకర్తలను నాయకులు మర్చిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## బిజెపి రాష్ట్ర రథసారధి రామచందర్ రావుకు స్వాగత ర్యాలీలో పాల్గొన్న మండల నేతలు



**తొవ్వ, నెల్లికుదురు, జులై 30**
బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు రామచందర్ రావు బుధవారం జిల్లా పర్యటనకు ప్రధమంగా విచ్చేసిన సందర్భంగా జిల్లా శాఖ ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీకి జిల్లా నేత నల్లని పాపారావు ఆధ్వర్యంలో మండలంలోని మునిగేల వీడు గ్రామం నుంచి కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులను అధిక స్థానాల్లో గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు దశ దిశ నిర్దేశం చేసినట్లు వారు తెలిపారు. దశలవారీగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తుందని అందులో చురుకుగా పాల్గొన్న నేతలకే అవకాశాలు ఉంటాయని ఆయన స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ ర్యాలీకి తరలిన వారిలో మైనార్టీ జిల్లా నేత ఎండి ముస్తఫా, బూత్ కమిటీ అధ్యక్షులు బొబ్బల కృష్ణ, తూము శ్రీనివాస్, నాయకులు కొలిపాక రమేష్ నీలం మల్లేష్, జి నాగరాజు, సంపత్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-మండలంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**-ముఖ్యమంత్రి సహాయనిది, ఆహారభద్రత కార్డుల పంపిణీ**

**తొవ్వ, గార్ల జూలై 30**
రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి ముఖ్యమంత్రి సహాయనిది, కళ్యాణలక్ష్మి చెక్కులతోపాటు ఆహారభద్రత కార్డులు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ముందుగా చెప్పినట్టుగానే ఆరు గ్యారెంటిలను అమలుచేస్తుందని, మహిళలకు ఉచితబస్సు, విద్యార్థులకు మంచి విద్య, రైతులకు అన్నివిధాల ఆదుకుంటూ ప్రజలకు చేరువలో ఉండడమే కాక ఇప్పటివరకు ఎవరు చేయలేని విధంగా ఆహారభద్రత కార్డులు అందించి, ఈ పథకాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో రాష్ట్రంలో ఎవ్వరు ఇల్లు లేనివారిగా ఉండనివ్వమని, రోడ్లు డ్యాములు నిర్మించేందుకు వాటిపై ప్రత్యేక చర్యలు చేసేవిధంగా అడుగులు వేయనున్నట్లు అన్నారు. స్థానిక ఎలక్షన్లలో ఓట్లకోసం కొన్ని పార్టీలు కాంగ్రెస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఎవరికి ఓటువేయలో ప్రజలకు బాగా తెలుసని అన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి



దుర్గాప్రసాద్,గార్ల మండల అధ్యక్షుడు దనియకుల రామరావు,కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు,అశోక్ , మల్లిబాబు, శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, యాకుబ్ పాషా,జిల్లా నాయకులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డ్రైవర్స్ ఏ చిన్న తప్పు చేసినా స్కూల్ యాజమాన్యందే బాధ్యత

**ప్రతి స్కూల్ బస్సులోను తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను అమర్చాలి.**

**పాఠశాలల, కళాశాల బస్ ల డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి**

**: పెద్దపల్లి డీసీపీ కరుణాకర్**



,( **రామగుండం):** డ్రైవర్స్ ఏ చిన్న తప్పు చేసినా.. స్కూల్ యాజమాన్యందే బాధ్యత అనిపెద్దపల్లి డీసీపీ కరుణాకర్ హెచ్చరించారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని స్కూల్,కళాశాల యజమానులకు బస్ డ్రైవర్లకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని అడ్డగుంట పల్లి లోని ఆద్య బంకెట్ హాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికిక పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ , గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై పలు ఆదేశాలు, సూచనలు చేశారు. స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్ఫోన్లు ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్ లలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని డీసీపీ పేర్కొన్నారు.స్కూల్ బస్సు డ్రైవర్ లకు పోలీస్ వారి తరుపున ఈ క్రింది విధంగా ముఖ్యమైన సూచనలు చేశారు ?పిల్లల భద్రత కోసం మీరు ట్రాఫిక్ నియమాలను పాటించాలి, విద్యార్థులను ఎక్కించేటప్పుడు మరియు దించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి మరియు బస్సును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సిగ్నల్స్ వద్ద, మూల మలుపుల వద్ద, ప్రధాన కూడల్లా వద్ద వేగాన్ని నియంత్రించండి. విద్యార్థుల భద్రత కోసం విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు మరియు దిగేటప్పుడు జాగ్రత్త వహించండి. బస్ పూర్తిగా ఆగిన తరువాత పిల్లలను ఎక్కించడం, దించడం కోసం ఒక వ్యక్తిని విద్యార్థులకు సహాయం గా ఏర్పాటు చేయాలి?బస్సును ప్రతిరోజూ తనిఖీ చేయండి. టైర్లు, బ్రేక్లు మరియు ఇతర ముఖ్యమైన భాగాలను పరిశీలించండి. ఏవైనా సమస్యలు ఉంటే, వాటిని యాజమాన్యం కు చెప్పి వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోండి. ?విద్యార్థులను అప్రమత్తంగా ఉంచడం కోసం విద్యార్థులకు బస్సు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించండి. బస్సులో ప్రవర్తన ఎలా ఉండాలో వారికి చెప్పండి.విద్యార్థులు మీ బస్సులో సురక్షితంగా ప్రయాణించేందుకు మీరు బాధ్యత వహించాలి అనే విషయం గుర్తుంచుకోండి.మొదటగా ప్రథమ చికిత్స కిట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచండి. బస్సులో అగ్నిమాపక యంత్రం ఉందని ఉంచుకోవాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండండి. సమయపాలన పాటిస్తూ సమయానికి బస్సును నడపడానికి ప్రయత్నించండి. విద్యార్థులతో ఓపిక, సహనం గా ఉంటూ మంచి ప్రవర్తన తో ఉండండి. పిల్లలకు ఏదైనా సమస్య తలెత్తితే, దానిని పరిష్కరించడానికి, యాజమాన్యం, తల్లితండ్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నించండి. మీకు అవసరమైనప్పుడు తగినంత విశ్రాంతి తీసుకోండి. బస్సులో భద్రత యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు ఎప్పటికప్పుడు గుర్తు చేయండి, అవగాహన కల్పించండి.ఈ సూచనలను అనుసరించడం ద్వారా, మీరు పాఠశాల బస్సును సురక్షితంగా నడపగలరు మరియు విద్యార్థుల రక్షణ, భద్రత సురక్షితంగా ఉంటుంది.స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో స్కూల్ బస్సులు నడిపినట్లు గుర్తిస్తే అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, ఏదైనా ప్రమాదం జరిగితే స్కూల్ యాజమాన్యం పైన కేసు నమోదు చేస్తామని తెలిపారు.రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై నమోదు చేయు కేసులు, శిక్షలు?అతివేగంగా అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి ప్రమాదానికి గురి చేయడం వలన మరణం సంభవిస్తే - 106(1) బి ఎం ఎస్ 304-ఏఐపిసి) సిగ్నల్ జంప్ చేసిన సందర్భం, రాంగ్ రూట్ లో వెళ్ళిన సందర్భంలో మరణం సంభవిస్తే బలమైన సందర్భంలో - 105 బి ఎం ఎస్ ॥304ఐపిఒ?అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపి ఒక వ్యక్తికి ?సాధారణ గాయాలు అయిన సందర్భంలో 125 బి ఎం ఎస్ 337 ఐపిసి%రిమైన గాయాలు అయిన సందర్భంలో 125() బి ఎన్ ఎస్ 338 ఐపిసి పట్టణ ప్రాంతంలో, రద్దీ ప్రదేశాలలో, సాధారణ సమయంలో అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపినచో సాధారణ గాయాలు అయిన సందర్భంలో125 బి ఎం ఎస్ %॥%336 ఐపిఒ బలమైన గాయాలు అయిన సందర్భంలో -281 బిఎన్ ఎస్ 279 ఐపిసి మైనర్ కి వాహనం ఇచ్చి ప్రమాదానికి గురి చేసినట్లయితే -180 ఎం వి యాక్ట్? డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపినట్లయితే -3 ఆర్/డబ్ల్యూ 181 ఎం వి యాక్ట్? మద్యం తాగి వాహనం నడినట్లయితే-185 ఎం వి యాక్ట్? ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడిపినట్లు అయితే 196 ఎన్ వి యాక్ట్మొదలైన శిక్షలు భరించాల్సి వస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, మంథని సీఐ రాజు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్ అనూష, ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గా ఎస్సై వెంకటేష్ కమాన్పూర్ ఎస్సై ప్రసాద్ రామగిరి ఎస్సై శ్రీనివాస్, మంథని ఎస్ఐ రమేష్ ముత్తారం ఎస్సై నరేష్, స్కూల్స్ కళాశాల ప్రిన్సిపల్స్ ,డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గార్ల మండలంలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీ ఆదనపు కలెక్టర్

**-ఏ ప్రభుత్వ ఉద్యోగి అయిన స్థానికంగా ఉండాల్సిందే**

**-అడిషనల్ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోపో**



**తొవ్వ,గార్ల జూలై 30**
గార్ల స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పిటల్ ను జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోపో బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడ్మిట్ అయిన రోగులను,హాస్పిటల్ రికార్డు లను, మరుడుదొడ్లను, ఆపరేషన్ థియేటర్, మందుల గది, పోస్టు మార్టమ్ గదిని పరిశీలించి వైద్యులు, సిబ్బంది కి పలు సూచనలు చేశారు. అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాల ను తనిఖీ చేసి హాస్టల్ వసతులు, భోజన మెనూను పరిశీలించి విద్యార్థులపట్ల అశ్రద్ధగా ఉండవద్దని సిబ్బందిని హెచ్చరించారు. అంగన్వాడీలలో తనిఖీ చేసి విద్యార్థులకు అందించే పౌష్టికాహారం, తదితర అంశాలపై సూచనలు చేసి కాసేపు విద్యార్థులతో మాట్లాడారు.

**-హాస్పటల్ సమస్యలపై సిపిఎం వినతి**

సిహెచ్ సి హస్పటల్ సమస్యలపై సిపియం నాయకులు స్దానిక సంస్దల అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోపో కు వినతి పత్రం అందించారు. పోస్ట్ మార్టమ్ గదిని,ఆక్సిజన్ సెంటర్ లను ప్రారంభించాలని,పూర్తి వైద్యులను నియమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి,నాయకులు ఎస్. నాగరాజు అడిషనల్ కలెక్టర్ ను కోరారు.

## ఆసరా పెన్షన్లు పెంచా



**తొవ్వ, నర్సింహులపేట జులై. 30**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలో VHPS మండల కమిటీ సమావేశం మండల ఇన్చార్జి జెర్రిపోతుల నారాయణఅధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా VHPS జిల్లా అధ్యక్షులు ఎండి పాషా హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫెన్షన్ దారులతో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి కూర్చుని ఇప్పుడు ఫెన్షన్ పెంచకుండా మోసం చేస్తున్నారని మండి పడ్డారు, ఆగస్టు 13 న ఛలో హైదరాబాద్ లో జరగబోయే మహాగర్జన కు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు,చేయూత ఫెన్షన్ దారులను ఏకం చేసి ఫెన్షన్ దారుల మహాగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, కార్యక్రమంలో బానోతు లక్ష్మ, దేవసింగ్, నారాయణ,కమిలి, సరోజ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

## గృహ నిర్మాణ వస్తువుల ధరలను తగ్గించాలి

**మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్**

**తొవ్వ, నెల్లికుదురు, 30**



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద లకు అందిస్తున్న ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు నిర్మాణానికి ఉపయోగించే వస్తువుల ధరలను తగ్గించి పేద ప్రజలను ఆదుకోవాలని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజలు నిర్మాణం చేసుకునే క్రమంలో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. అందులో సిమెంటు, ఐరన్, ఇసుక కు ధరలు విపరీతంగా ఉన్నాయని, ధరలనునియంత్రించకుంటే మధ్యలోనే గృహాలు నిర్మాణం కాకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రధానంగా గ్రామ శివారు నుంచే ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల యజమానులు అధిక ధరలకు ఇసుక రవాణా చేస్తున్నారని, ప్రభుత్వం ఎలాంటి రుసుము లేకుండా ఇసుక అందిస్తున్న ట్రాక్టర్ల యజమానుల వల్ల అధిక మొత్తంలో చెల్లించుకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్థిరమైన ధరలను ఏర్పాటు చేసి ఇందిరమ్మ గృహాలకు అందించాలన్నారు. లేనట్లయితే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

31/07/2025
గురువారం

# రిజర్వేషన్ పై వెనక్కు తగ్గేది లేదు

## చట్టబద్ధత కల్పించడంపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

## 72గంటల నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ...



తొవ్వ, ప్రతినిధి జులై 28:
42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించేదాకా పోరాటం ఆగదని, వెనక్కు తగ్గేది లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షు రాలు, ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీ బిల్లు సాధన కోసం ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్ను ఇవాళ ఆమె బంజార హిల్స్ లోని తన నివాసంలో పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడు తూ.. ఆగస్టు 4వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 7వ తేదీ ఉదయం 10 గంటల వరకు 72 గంటల పాటు నిరా హార దీక్ష చేస్తానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యూ పీఎఫ్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తున్నానని వివరిం చారు. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలుపకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు న్యాయపోరాటం చేయడం లేదని ప్ర శ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని.. పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. కాగా నిరాహార దీక్షకు అనుమతి కోరుతూ జాగృతి నాయకులు దరఖాస్తు చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీకి ఈ మేరకు లేఖను అందజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కష్టాలు

## వల్మీడి గ్రామంలో కొనసాగుతున్న విద్యుత్ అంతరాయాలు...

### పట్టించుకోని ప్రభుత్వం,అధికారులు?



తొవ్వ ప్రతినిధి జులై 30:
పాలకుర్తి మండలం వల్మీడీ గ్రామంలో రైతులు ఆందోళన చేపట్టారు . గత 3నెలల నుండి విద్యుత్ అంతరాయం వల్ల ఇబ్బందులు పడుతున్నామని. వెంటనే విద్యుత్ అంతరాయం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటూ రైతులు నిరసనకు దిగారు. పలుమార్లు పాలకుర్తి విద్యుత్ శాఖ ఏఈ కి విన్నపించుకున్న పట్టించుకోలేదని రైతులు తెలిపారు.ఈ అంతరాయం వల్ల కొన్ని వందల ఎకరాలు నాట్లు ఆగిపోయాయని వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యుత్ అంతరాయాన్నిపరిష్కరించాలని కోరారు. ఈ నిరసనలో.. గ్రామ రైతులు కొలుపుల సుధాకర్, గుండు శ్రీనివాస్, చేవెళ్లి మల్లయ్య, వాసూరి అంజయ్య, చేవెళ్లి నరసయ్య, గంట రాజు, చేవెళ్లి శ్రీశైలం, పోలాస బిక్షం, తదితరులు, పాల్గొన్నారు..

# బిసి రిజర్వేషన్ లకు కాదు .... మతపరమైన రిజర్వేషన్ లకు మాత్రమే వ్యతిరేకం

## బీఆర్ఎస్, కాంగ్రెస్ కాంగ్రెస్ రాష్ట్రాన్ని రాష్ట్రాన్ని దోచుకున్నాయి
## బీసీల ఓట్ల రాజకీయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
## తెలంగాణలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే..
## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు

**తొవ్వ మహబూబాబాద్, జులై 31:**
బిసి రిజర్వేషన్ లకు కాదు ... మతపరమైన రిజర్వేషన్ లకు మాత్రమే భారతీయ జనతా పార్టీ వ్యతిరేకం అని కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీ లు రాష్ట్రాన్ని దోచుకున్నాయని భాజపా రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రాంచందర్ రావు అధికార కాంగ్రెస్ , ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ లపై మండిపడ్డారు బుధవారం జిల్లా కేంద్రంలో వీఆర్ఎన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన బీజేపీ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించగా .ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని, తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు వ్యతిరేకం కాదని, కేవలం మతపరమైన రిజర్వేషన్ కు వ్యతిరేకమని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లో 10 శాతం ముస్లింలకు కేటాయించి రాజకీయంగా బీసీలను అణగదొక్కుతున్నారన్నారు. . రాష్ట్రంలో రైతుబంధు ఎకరాకు రూ.15 వేలు ఇస్తామన్న కాంగ్రెస్ రైతులను మోసం చేశారని నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తామని వారిని మోసం చేశారని అలవి కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారని





మండిపడ్డారు , తెలంగాణలో రైతులకు సరిపడా యూరియా అందించకుండా కాంగ్రెస్ కృత్రిమ కొరత సృష్టిస్తోందని విమర్శించారు. రిటైర్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం ఇవ్వడం లేదని, అదే విధంగా ఉద్యోగ లకు పీఆర్సీ ఇవ్వడం లేదని . ప్రజలను మోసం చేసిన సీఎం ఆస్కార్ అవార్డు కాదని, ఏ అవార్డు ఇవ్వాలో అర్ధకావాడం లేదన్నారు ఆపరేషన్ సింధూర్ లో పాకిస్తాన్ ఉగ్రవాదుల స్థావరాలను భారత సైనికులు మట్టుపెడితే కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ దానిని అనుమానిస్తున్నారని . దేశ సరిహద్దుల్లో ప్రజలకు రక్షణగా నిలబడుతున్న భరత మాత సైనికులను అనుమానిస్తే ఊరుకోబోమన్నారు. గతంలో ప్రధాని మోదీ సర్జికల్ స్ట్రైక్ చేస్తే అది జరిగిందా! లేదా? అంటూ కాంగ్రెస్ అనుమానం వ్యక్తం చేయడం సరికాదన్నారు. తెలంగాణలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారేనని స్పష్టం చేశారు. వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, రైల్వేస్టేషన్ల ఆధునీకరించింది బీజేపీ ప్రభుత్వమని . ప్రధాని మోదీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మానుకోట జిల్లా పరిషత్ను బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక నుంచి మానుకోట బీజేపీ అడ్డగా మారుతుందన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి 500 మంది బీజేపీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. డోర్నకల్ నియోజకవర్గం నుంచి ఎస్బీఐ రిటైర్డ్ అధికారి శంకర్ నాయక్ , గుగులోతు నరేష్ మహబూబాబాద్ నుంచి మాజీ వార్డు కౌన్సి లర్ బోనగిరి గంగాధర్ బీజేపీలో చేరారు. అనంతరం ఆయన్ను గజమాలతో సత్కరించారు. కాగా, బీజేపీ సమావేశంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభిమానులు జనసేన జెండాతో హాజరై జై.. పవన్ అం టూ నినాదాలు చేశారు. బీజేపీ, జనసేన ఒక్కటేనంటూ రాబోయే రోజు ల్లో తెలంగాణలో ఏపీ తరహాలో కూటమి తో కలిసి పనిచేయనున్నాయంటూ తెలిపారు ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు, మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్, ఎడ్ల అశోక్ రెడ్డి ,లింగాల సుధీర్రెడ్డి, వద్దిరాజు రాంచంద్రరావు, యాప సీతయ్య, యలమంచిలి వెంకటేశ్వర్లు, కొమురయ్య, చీకటి మహేష్ గౌడ్, క్యాచువల్ శ్యాంసుందర్ శర్మ, నాయిని ధర్మా రెడ్డి, శశి వర్ధన్ రెడ్డి చెల్పూరి వెంకన్న, భూక్య సంగీత, గడ్డం అశోక్, వెన్న మల్ల అజయ్, సతీష్, పొదిళ్ల నర్సింహారెడ్డి, మదన్, సందీప్ పాల్గొన్నారు.

# నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని నిరసన

తొవ్వ ,మహబూబాబాద్ , జులై 30:
మహబూబాబాద్ పట్టణ పరిధిలోని జమాండ్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రాల్లో నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు బుధ వారం పాఠశాల ఆవరణలో నిరసన తెలిపారు.ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్కు వ్యతిరే కంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు . అంగన్ వాడీ కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణి, బాలింతలకు, చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించాలని చెబుతున్న టీచర్లు అంగన్వాడీ సిబ్బంది సరైన పోషకాహారం అందించడం లేదని, అదే విధంగా ప్రాథమిక పాఠశాలలో నాణ్యమైన భోజనం అమలు చేయడం లేదని ఆరోపించారు.

# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



తొవ్వ ,ప్రతినిధి ,జులై 30:
భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, రిజిస్ట్రేషన్ల గురించిన వివరాలను తహసీల్దార్ విక్రమ్ కుమార్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఇతర అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటిపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్, ఆర్ఐ లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు..



**తొవ్వ ప్రతినిధి ,జులై 31:**
కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం కు చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్ – సుహాసిని దంపతుల కుమార్తె దివ్య– ప్రసాద్ ల వివాహ వేడుకలు బుధవారం హైదరాబాద్ లోని నైనా కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగాయి.ఈ వేడుకల కు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు...ఈ వివాహ మహోత్సవానికి మ్రి రంగారావు,చల్లా లింగారెడ్డి,చల్లా శ్రీనివాస్ రెడ్డి, %ాదీజ% వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్,రావుల జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి,మాజీ ఎంపీపీ వోలం చంద్ర మోహన్,రావుల రవిచందర్ రెడ్డి,వేం రాం చంద్రారెడ్డి,దామారకొండ ప్రవీణ్,చిలువేరు సమ్మయ్య గౌడ్,నజీర్ అహ్మద్ కఘుటం శ్రీను,హారిష్ నాయక్,సట్ల వెంకన్న,వీరు నాయక్, భానోత్ వెంకన్న,బిర్రు వెంకన్న,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఘనపారపు రమేష్, కమటం శ్రీను తదితరులు పాల్గొన్నారు

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

తొవ్వ ,మహబూబాబాద్ ,జులై 31:
నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటే పోలీసులు పేద మహిళలపై పోలీసులు కేసులు నమోదు చేశారని అక్రమంగా వారిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీని వాస్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానిక అంబేడ్కర్ సెంట ర్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహబూ బాబాద్ లో కొన్ని సంవత్సరాలుగా ఇళ్లులేని పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే పలుమార్లు అధికారులు వచ్చి వాటిని తొల గించారన్నారు. త్వరగా కేసులను ఎత్తివేసి అర్హులైనవారందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. సీపీఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనా లక్ష్మణ్, మహిళలు పాల్గొన్నారు.